మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 30 మార్చి 2024 పేజీలు 8



- దోపిడిలో కెసిఆర్‌ను మించిన రేవంత్
- కాళేశ్వరం అవినీతి దర్యాప్తు ఊసేలేదు
- ఫోన్ ట్యాపింగ్‌పై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం
- కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

## తెలంగాణ నుంచి
# ఆర్.జి.ట్యాక్స్ వసూలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన పాపానికి ఇక్కడి పాలకులు ఈ రాష్ట్రం నుంచే ప్రత్యేకంగా ఆర్.జి.ట్యాక్స్ వసూలు చేసి పంపి స్తున్నారని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. పదేళ్లు దోచిన కెసిఆర్ కంటే ఇప్పుడు ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి దోపిడిలో కేసిఆర్‌ని మించిపోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్‌కు వచ్చిన ఆయన సుదర్శన్ ఫంక్షన్‌హాల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అన్ని విధాల దోచుకుంటే ఇప్పుడు ఆ పనిని రాహుల్ గాంధీ టీం తీసుకుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై సిబిఐ దర్యాప్తు చేయాలని పైకి అంటున్న వాస్తవానికి న్యాయవిచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కూడా కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామి ఏ గ్యారంటీలపై వారంటీ లేదన్నారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికలు దేశానికి సంబంధించివన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని బిజెపి విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

- రైతులకు రుణమాఫీ, మహిళలకు భృతి ఇవ్వలేని కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికలలో ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని హైదరాబాద్ సహా అనేక ప్రాంతాలు విద్యుత్, నీటి కష్టాలు మొదలయ్యాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. తెంగాణలో డబుల్ డిజిట్ సీట్లు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో 400 సీట్లు గెలుపు ఖాయం అని అందులో పాలమూరు తప్పక ఉంటుందన్నారు. ఈ ఉమ్మడి జిల్లాల్లో 2 ఎంపి స్థానాలు గెలిచి తీరుతామన్నారు. సమావేశంలో బిజెపి లోక్‌సభ అభ్యర్థి డి.కె.అరుణ, బంగారు శృతి, నాగూరావు నామాజీ, పవన్‌కుమార్‌రెడ్డి, రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, కొండయ్య, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, అందెబాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి, ఎగ్గని నర్సిములు, రతంగ్ పాండు రెడ్డి, కెంచె శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ట్యాంక్ బండ్ కాదు గుదిబండ
## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ట్యాంక్‌బండ్ కాదు ఇది గుదిబండ అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ దగ్గర సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అన్ని కుంభకోణాలే జరిగాయని అందులో మినీ ట్యాంక్ బండ్ కూడా ఒకటి అని, 50 కోట్ల రూపాయలతో ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టినా ఏమాత్రం పనులు పూర్తి కాలేదు అని, ఇష్టానుసారంగా చెరువును ఇటు ట్యాంక్ కాకుండా అటు బంక్ కాకుండా చేశారని ఆయన ఆరోపించారు. ప్రచారంలో భాగంగా ట్యాంక్ బండ్ పర్యవేక్షణ కూడా చేయడం జరిగింది అని, ఎలాంటి ప్లానింగ్ లేకుండా ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని ఆయన చెప్పారు. అసంపూర్తిగా ఉన్న ఈ ట్యాంక్ బండ్ కు నిధులు ఎక్కడ నుంచి వస్తాయో కూడా క్లారిటీ లేదు అని ఆయన చెప్పారు. గత అనుభవాలు మనకు ఎన్ని నేర్పిన వాటిని గత

మిగతా 2లో

# రెసిడెన్షియల్ కట్టడాలు కమర్షియల్ భవనాలుగా వినియోగం

- జంగిడిపురంలో ఓ ప్రైవేటు పాఠశాల బాగోతం
- మామూళ్ల మత్తులో మున్సిపల్ అధికారులు ?
- కమిషనర్లకు రాయబారులుగా కౌన్సిలర్లు, అధికారులు




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** అక్రమ నిర్మాణాలకు వనపర్తి మున్సిపాలిటీ అడ్డాగా మారింది. పట్టణంలోని ప్రధాన సర్కిళ్లలో రెసిడెన్షియల్‌గా అనుమతులు పొందిన భవనాల యజమానులు అట్టి భవనాలను కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలకు ఉపయోగిస్తు మున్సిపాలిటీకి వచ్చే ఆదాయానికి లక్షలు , కోట్లలో గండి కొడుతున్నారు. అధికారులు అడిగినంతా ఇచ్చుకో... ఇష్టమున్నట్లు కట్టుకో అన్న చందంగా మున్సిపల్ అధికారుల పనితీరు ఉంది. టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వెలువెత్తుతున్నా వారు ఎలాంటి జంకు బెంకు లేకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వనపర్తి పట్టణంలోని అత్యంత ధనవంతుల కాలనీగా పేరొందిన జంగిడిపురంలో ఓ ప్రైవేటు స్కూల్ యజమాని ఇంటి నిర్మాణం కోసం అనుమతి తీసుకుని అదే భవనంలో కమర్షియల్‌గా ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తుండడం విశేషం. గత కొన్ని సంవత్సరాలుగా ఇంటి అనుమతి తీసుకున్న భవనంలోనే కమర్షియల్‌గా పాఠశాలను నిర్వహిస్తున్నా మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. జిల్లా కేంద్రమైన మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అంతే లేకుండా పోతుంది. రాజకీయ నేతలు,

2లో

## ట్యాంక్ బండ్ కాదు గుదిబండ

(మొదటి పేజీ తరువాయి)



ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది అని ట్యాంక్ బండ్ నీటివల్ల కాలనీలు మునిగిపోయాయని, మురికి కాలువ నీరు ఇండ్లలోకి వచ్చిన విషయం ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో వీలైనంత త్వరగా డ్రైనేజ్ లను పూర్తిచేసి స్వచ్ మహబూబ్ నగర్ ను తయారు చేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ తో కలిసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సి .వసంత, సి.రాఘవేంధర్, ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ధర్మాపూర్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రెసిడెన్షియల్ కట్టడాలు కమర్షియల్ భవనాలుగా వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

పలుకుబడి కలిగిన వారు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అడిగినంత ఇచ్చుకో... ఎన్ని ఫ్లోర్‌లైనా కట్టుకో అనే విధంగా మున్సిపల్ అధికారుల పని తీరు ఉందని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు, ఇంటి నిర్మాణాల పేరుతో నిర్మించిన భారీ భవనాలను కమర్షియల్‌గా ఉపయోగిస్తున్న వారితో మున్సిపల్ అధికారులు మధ్యవర్తిత్వం నడిపి మామూళ్లు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత పాఠశాలలో ఎలాంటి విద్యాశాఖ నిబంధనలు కూడా అమలు చేయకపోవడం ఫైర్ సేఫ్టీ, సరిపోయినన్ని బాత్‌రూమ్‌లు, మరుగుదొడ్లు, క్రీడా మైదానం లేకపోయినప్పటికీ విద్యాశాఖ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. పాఠశాలకు సమీపంలోనే ఎత్తైనా ఎలక్ట్రానిక్ టవర్లు నిర్మించడం వల్ల రేడియేషన్ తో చిన్నారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మున్సిపాలిటీలో ఇలాంటి వాటిపై కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్ హాల్‌లో హన్వాడ మండలం, ఇబ్రహీంబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ, పదవీవిరమణ పొందిన సైన్స్ ఉపాధ్యాయురాలు మూలమల్ల లక్ష్మి పదవీవిరమణ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ, లక్ష్మి ఉపాధ్యాయురాలుగా ఎన్నో వేల మంది విద్యార్థులకు ఆమె విద్యాబుద్ధులు నేర్పారని, చాలా మంది ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి సమాజానికి చేసిన గొప్ప సేవ అని, సమాజంలో ఏ వృత్తికీ లేని గౌరవం కేవలం ఉపాధ్యాయ వృత్తికే ఉంటుందని, గురువు స్థానంలో ఉంటూ ఎందరినో ఉన్నత శిఖరాలను చేరుకొనేందుకు సహకరించిన ఉపాద్యాయుల జీవితాలు ఎంతో ధన్యమైనవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, వి.మనోహర్ రెడ్డి, రఘురామిరెడ్డి, హన్వాడ మండల ఎంపిపి బాలరాజు, నారాయణ గౌడ్, శ్రీరాములు, వీరేందర్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి ఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ ఛైర్మన్ బి.ఎస్.కేశవ్







**గద్వాల మేజర్ న్యూస్** గద్వాల పట్టణంలోని 8వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ జయమ్మ కొటేష్ అధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ ప్రజలకు మేలు జరుగుతుందని, గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పతకాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు డిటిడిసి నరసింహులు,నాగరాజు,శ్రీనివాసులు,పూడూర్ కృష్ణ,మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప,నాగేంద్ర యాదవ్, తుమ్మల నరసింహులు,రంజీత్,భాస్కర్ యాదవ్,జనార్ధన్, అన్వర్,గోపాల్, టి ఎన్ ఆర్ జగదీష్,ఇలియాస్,ముక్రం,దడవాయి నర్సింహులు,శ్రీనాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈనెల 30న బిఎల్ఏలకు నాగర్‌కర్నూల్‌లో శిక్షణ కార్యక్రమం



నాగర్‌కర్నూల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 30 శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు బిఎల్ఎ ల శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు టిపిసిసి సభ్యులు వల్లభ రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులుతైలీ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీను వాసులు, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, పాపిరెడ్డిలు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూలు లోని ఎం ల్ సీ దామోదర్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతు ఈ శిక్షణ శిబిరానికి ఏఐసీసీ జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు, ఏఐసీసీ ట్రైనింగ్ ఇన్చార్జి రోహిత్ చౌదరి సభ్యులు జైన్ టిపిసిసి వార్ రూమ్ చైర్మన్ పవన్ మల్లారెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. బూత్ స్థాయిలో బి ఎల్ ఏ లు వ్యవహరించాల్సిన తీరుపై ఈ శిక్షణా శిబిరంలో వివరించడం జరుగుతుందని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు వనపర్తి నాగర్ కర్నూల్ నియోజకవర్గం చెందిన బిఎల్ఎలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని కోరారు

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సీతారాములు తండ్రి నిరంజన్ అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు, మేఘారెడ్డి అభిమానులు ఉన్నారు.

## బుద్ధారం చెక్ పోస్ట్ దగ్గర 1,90,000 సీజ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని బుద్ధారం చెక్ పోస్ట్ దగ్గర 1,90,000 పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి రోజు మాదిరి వాహనాలను తనిఖీ చేస్తుండగా బిజినపల్లి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన సి సత్యనారాయణ ఎలాంటి ఆధారం లేకుండా 1,90,000 షిఫ్ట్ కారులో బిజినాపల్లి నుండి వనపర్తికి తీసుకొస్తుండగా వాహనాలు తనిఖీ చేస్తుండగా రూపాయల ను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు

## సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ చెన్నయ్య



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య సీఎం రేవంత్ రెడ్డిని శుక్రవారం ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి గత 30 సంవత్సరాలుగా వైద్య సేవలు అందజేస్తూన్నానని, మరియు కాంగ్రెస్ పార్టీ లో గత 20 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డాక్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ గా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నానని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా మరియు సీనియర్ డాక్టర్ గా ఎంతో అనుభవం ఉన్నట్లు తెలిపారు. కావున మెడికల్ కు సంబంధించిన నామినేటెడ్ చైర్మన్ పోస్ట్ ను తనకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని, మరియు మల్లు రవిని కోరినట్లు ఆయన తెలియజేశారు.

## వివిధ చెక్పోస్ట్‌ల వద్ద పట్టుబడ్డ డబ్బు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలోని వివిధ చెక్పోస్ట్ ల వద్ద పోలీస్ అధికారులు కేంద్ర సాహిత బలగాలు తనిఖీల్లో చేయగ నారాయణపేట ఏక్లాస్పూర్ చెక్ పోస్ట్ వద్ద 1,50,000/- రూపాయాలు దామరగిద్ద మండలంలోని కానుకుర్తి చెక్ పోస్ట్ వద్ద 2,15,000/- రూపాయలు పట్టుకోవడం జరిగిందని, పట్టుబడ్డ మొత్తం డబ్బులను గ్రివియన్ కమిటీకి పంపించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని ఎస్పీ ప్రజలను కోరారు.

## బిజెపి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని శాంతినగర్ భవాని ఫంక్షన్ హాల్ లో శనివారం అలంపూర్ నియోజకవర్గ బిజెపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించ బడుతుంది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు నాగర్ కర్నూల్ బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ .పార్లమెంటు సభ్యులు పి రాములు. జాతీయ బీసీ కమిషనర్ సభ్యులు తల్లోజు ఆచారి. ముఖ్య నాయకులు వస్తున్నారు .కావున మండల గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ కన్వీనర్ తిరుమలరెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్. బి జె వై ఎమ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ శర్మ. లీగల్ సెల్ కన్వీనర్ గువ్వల శ్రీనివాస్. మండల అధ్యక్షులు సంజీవరెడ్డి .నరసింహా .మురళీకృష్ణ. వేణుగోపాల్ .వినీత్ కుమార్. రంగస్వామి. పాల్గొన్నారు

## మల్లెపల్లి జగన్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి జగన్ ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జిఎస్ఆర్ కార్యాలయంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శాన్వాజ్ ఖాన్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీను, తదితరులు ఉన్నారు

## అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి శ్రీనివాసులు



**అమ్రాబాద్‌మేజర్‌న్యూస్:** అచ్చంపేట నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ను డిఎస్పి శ్రీనివాసులు సందర్శించి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేసే విధంగా పోలీసులు ప్రజల సమస్యలను బాధ్యతతో విని వారికి సరైన న్యాయాన్ని చేసే విధంగా ప్రజలకు చేరువలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు తమ విధులకు ప్రజలు సహకరించి సరైన న్యాయాన్ని పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ శంకర్ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చెక్పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలి

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్






**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారా యణ పేట జిల్లా సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్‌ల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో భద్రత పెంచడం జరిగిం ది. చెక్ పోస్టు వద్ద పోలీసులు అప్రమ త్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులకు తెలిపారు. నారాయణపేట జిల్లా సరిహద్దులో అంతర్రాష్ట్ర చెక్పోస్టులు 5 , అంతర్ జిల్లా చెక్పోస్టులు 2 ఉండగా, అందులో నారాయణపేట జిల్లా లో 1) జలాల్పూర్ చెక్ పోస్ట్, 2) ఎక్లాస్పూర్ చెక్ పోస్ట్, దామరగిద్దలో 3)కాన్కుర్తి చెక్ పోస్ట్ 4) కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్ 5) చెగుంట చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. అంతర్ జిల్లా సరిహద్దుల్లో 1) మరికల్లో లాల్ కోట చెక్పోస్ట్ 2) కోస్గిలో సంపల్లి మొదలగు చెక్ పోస్టుల వద్ద కేంద్ర సాయుధ పోలీస్ (%ుదీూ%) బలగాలతో జిల్లా పోలీస్ లతో పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం ఇతర విలువైన వస్తువులు మొదలగునవి రవాణా చేయకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని, వాహనాల నెంబర్ల రిజిష్టర్ లో రికార్డ్ చేయాలని , ఎన్నికలు సజావుగా జరిగేందుకు నారాయణపేట జిల్లా ప్రజలు కూడా సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరండి

## - బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన కేకే కడియం శ్రీహరి చరిత్ర హీనులుగా మిగిలిపోతారు

## - జనార్దన్ తెలంగాణ ఉద్యమకారుడు



**నర్వ మేజర్‌న్యూస్:** తెలంగాణ ఉద్యమకారునిగా కెసిఆర్ భిక్షతో అనేక పదవులు పొందిన కేశవరావు కడియం శ్రీహరి ఇవాళ ప్రభుత్వం కోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవలిసిపోయి తమ రాజకీయ పబ్బం కోసం రంగులు మార్చే ఊసరవెల్లిలాగా మారి ఈరోజు కేసీఆర్ గారికి మరియు బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వీళ్ళిద్దరిని తెలంగాణ ప్రజలు రాజకీయ బొంద పెట్టాలని ఇలాంటి రాజకీయ బిక్షగాలను తెలంగాణ పొలిమేర నుండి తరిమి కొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు పది సంవత్సరాలు పాటు అనేక పదవులు పొంది ఈరోజు కష్టకాలంలో ఉన్న పార్టీని బదనాం చేస్తూ పార్టీ మారడం అంటే వాళ్ల నీచసంస్కృతి నిదర్శనం ఇలాంటి ద్రోహులు ఎంతమంది పార్టీ మారినా బిఆర్ఎస్ పార్టీ కానీ కెసిఆర్ కి కాని ఒరిగేదేమీ లేదనీ బిఆర్ఎస్ పార్టీకి ఉక్కు కవచంలా తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ప్రజలు ఉన్నారని పార్టీ నచ్చని వీళ్లకు పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేసి పార్టీ మారాలని అలా కాకుండా కుంటి సాకులతో రాజీనామా చేయకుండా ఉంటే తెలంగాణ ప్రజలు బొంద పెడతారని పార్టీ కాదని వెళ్లే వాళ్లు తమ చిత్తశుద్ధి చాటుకుని పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని అలా చేయని వారికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి తెలంగాణ ప్రజల సత్తా చాటాలని తెలంగాణలో ఉన్న ఉద్యమకారులు నాడుఉద్యమంలో ఏ విధంగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లారు కష్ట కాలంలో ఉన్న పార్టీని పార్టీ ప్రతిష్టలు కాపాడుకోవడం కోసం పార్టీ ద్రోహులు ఉన్నవారికి తగిన గుణపాఠం చెప్పాలంటే పార్లమెంటులో అత్యధిక సీట్లు వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని అన్నారు.

# ఉపాధి పనులు ప్రారంభించి కనీస సౌకర్యాలు కల్పించాలి



**వడ్డేపల్లి ఉండవల్లి మేజర్‌న్యూస్:** శనివారం ఉండవెల్లి మండల కేంద్రమైన సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రతి గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న బిల్లులను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాలలో గత రెండు సంవత్సరాల నుంచి కూడా పెండింగ్ బిల్లులు రాలేదని పని ప్రదేశాలలో కూలీలకు టెంటు. మంచినీరు సౌకర్యము, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టే వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల కూలీలు వడదెబ్బకు గురి అయ్యి అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలు సంపాదించిన మొత్తాన్ని ఆసుపత్రులకే ఖర్చు చేస్తున్నారు .గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసే ప్రతి కూలికి కొలతలతో సంబంధం లేకుండా కనీస కూలీ 600 ఇవ్వాలి. ఉపాధి హామీకి అరకురా నిధులు కేటాయించి కూలీలతో మాత్రం నిరంతరం పనులు చేయిస్తున్న వారికి కూలీలు ఇవ్వకుండా వేధించడం సరైనది కాదని గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక కూలీలు ఉపాధికి వెళ్తున్నారని పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా వారికి పరికరాలు అందించకుండా ఏ విధంగా ఉపాధి హామీ పథకం విజయవంతం అవుతుంది ఈ కార్యక్రమంలో నరసింహ వెంకటేశ్వర్లు పాండు శివశంకర్ ప్రభాకర్ వెంకటేశ్వర్లు అంజి నాగరాజు మద్దిలేటి పాల్గొన్నారు

# ఎం.రాములు మృతికి సంతాపాన్ని ప్రకటించిన సిపిఎం జిల్లా కమిటీ

**పాలమూరు మేజర్ న్యూస్ :** గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం హైదరాబాద్ ఆస్పత్రిలో మరణించిన ఎం.రాములు మృతి సిపిఎం పార్టీకి, ప్రజా తంత్ర ఉద్యమానికి తీరని లోటని ఎం.రాముల మృతికి సిపిఎం మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు సిపిఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్,జిల్లా కార్యదర్శి ఏ రాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎం రాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఈ నెల 31 వరకు 90 శాతం రాయితీపై పెనాల్టీల ఆస్తి పన్ను గడువు

### - మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఈ నెల 31 వరకు 90 శాతం రాయితీపై పెనాల్టీల ఆస్తి పన్ను గడువు ఉందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. రాయల్ ఫంక్షన్ హాల్ యజమాని, కల్వ రమేష్ కమర్షియల్ భవనం, హైదరాబాద్‌రోడ్డులో గల హిందుస్థాన్ పెట్రోల్ పంపు అసెస్మెంట్ చేసుకొని ఆస్తి పన్ను చెల్లించడం జరిగిందన్నారు, పట్టణంలో భవనాలను నిర్మాణం చేసుకొని అసెస్మెంట్ చేయించుకోకుండా ఆస్తి పన్ను చెల్లించకుండా ఉన్న కమర్షియల్ భవనాలు ఉంటే వెంటనే పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి అసెస్మెంట్ చేయించుకుని ఆస్తి పన్ను చెల్లించాలని కోరారు, ఆస్తిపన్ను బకాయిలు ఉంటే వెంటనే చెల్లించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజకుమారి, ఆర్ఐ చంద్రయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు

## చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని సెంటినరీ %వీదీ% చర్చ్‌లో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చ్ చైర్మన్ %ఖ.ా% జోసెఫ్ మాట్లాడుతూ లోకంలోని ప్రతి ఒక్కరి పాప పరిహారార్థ నిమిత్తమై ప్రభువైన యేసుక్రీస్తు వారు సిలువపై రక్తము కార్చి మృతి పొందాడని అందు నిమిత్తమే ప్రతి ఒక్కరు ఈరోజు శుభ శుక్రవారం గా జరుపుకుంటున్నామని అన్నారు. లేఖనాల్లో రాసి ఉన్న దాని ప్రకారంగా ప్రభువైన ఏసుక్రీస్తు వారు సిలువ పై మృతి నొంది తర్వాత మూడు రోజులకు తిరిగి మృత్యుంజయుడుగా లేచాడని అన్నారు. అనంతరము ఏసుక్రీస్తు సిలువ వేయబడు సమీపంలో మాట్లాడిన 7 మాటలను గురించి సంఘ పెద్దలు క్రైస్తవులందరికీ విపులీకరించి చెప్పారు. ఈ ఆరాధన కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా ,నథనీల్ ,మరియు మహిళలు, పెద్దలు సుమారు 250 మంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాల రుణాలు రికవరీ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మహిళా సంఘాలు వివిధ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందాలని ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ అశోక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి గ్రామంలోనీ రాజీవ్ మహిళా సంఘం ఏపీజీవీబీ ద్వారా తీసుకున్న రుణం చెల్లించకుండా చాలా కాలం నుండి ఉన్న1, లక్ష 80 వేల రూపాయల బకాయిను రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి వారి స్వశక్తి పై అభివృద్ధి చెందడానికి మహిళా సంఘాలకు రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ చ్కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్ ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ క్యాషియర్ సంపత్ ఏ పీఎం చంద్రయ్య వివో ఏ విమల తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలల పెండింగ్ వేతనాలకై

# లింగాల ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల ఆందోళన

### - వేతనాలు చెల్లించకపోతే ఏప్రిల్ ఒకటి నుండి నిరవధిక సమ్మె






**లింగాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన ఆరు నెలల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం లింగాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆసుపత్రి బ్రాంచ్ అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్తు పరిధిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్ సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. కార్మికులు వేతనాల కోసం ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తే ప్రభుత్వం నుండి 8 నెలలుగా వేతనాల బడ్జెట్ రాలేదని అందుకే చెల్లించలేని చేతులెత్తేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అరకొరగా చెల్లించే వేతనాలు కూడా సకాలంలో చెల్లించ కుండా ఆరు నెలల జీతాలు పెండింగ్లో ఉంచితే కార్మికుల జీవనం సాగేది ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వేతనాలు చెల్లించాలని లేనిచో ఏప్రిల్ ఒకటి నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పోనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు భిమయ్య, జలీల్, నిర్మల ,చంద్రకళ ,అరుణ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్న ఎం.బి.సంఘం





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో మెనోనైట్ బ్రదర్ చర్చిలో సంఘ పెద్దల ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ రెవరెండ్ సీమోను అధ్యక్షతన భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ను నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు చివరిసారిగా సిలువపై పలికిన ఏడు మాటలను ఒక్కొక్కరు ఒక్క మాటను ఏడుగురు వ్యక్తులు ఏడు మాటలుగా ప్రజలకు వివరించారు ప్రజల పాపముల నిమిత్తమై ఆయన చిత్రహింసలపడి సిలువపై మరణించాడు ఆయన రక్తము చిందించబడి మన పాపములు రక్తంలో కడగబడ్డాయి అందువల్ల పరిశుద్ధులుగా మారామని తెలిపారు. అనంతరం రెవరెండ్ పాస్టర్ సీమోను మాట్లాడుతూ మన పాపముల నిమిత్తమై ఏసు క్రీస్తు ప్రభువు ఎన్నో శ్రమలు అనుభవించి మనలను పవిత్రులుగా చేశాడు కాబట్టి ఆయనను అనుసరించి క్రీస్తును పోలిన వారమై ఎలాంటి పాపం చేయకుండా భక్తి గా ఉండాలని పేర్కొన్నారు అనంతరం 40 రోజులుగా ఉపవాసం ఉండి ఈరోజు ఉపవాసాన్ని చివరి రోజుగా పరిగణించడంతో భక్తులకు ద్రాక్ష పళ్ళు, అరటి పళ్ళు, నిమ్మరసాన్ని అందించారు. ఈ కార్యక్రమంలోసంత పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటిపన్ను చెల్లింపునకు ఇక రెండు రోజులే గడువు

### - వసూలులో రాష్ట్రంలోనే ఎనిమిదవ స్థానంతో ముందంజ
### - చివరి రెండు రోజులలో ఇంటి పన్నులు చెల్లించి 100% వసూలుకు సహకరించాలి
### - మునిసిపల్ కమిషనర్ సత్య బాబు




**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఆయిజ మునిసిపాలిటీ ఇంటి పన్నుల చెల్లింపుకు ఈ నెల 31వ తేదీతో గడువు ముగుస్తుందని, గడువులోగా అందరూ ఇంటి పన్నులు చెల్లించాలని మునిసిపల్ కమిషనర్ సత్య బాబు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరం కు సంబంధించిన ఇంటి పన్నులు చెల్లింపునకు ఈ ఆదివారం అర్ధరాత్రితో గడువు ముగుస్తుందని, ఆలోగా అందరూ ఇంటి పన్నులు చెల్లించి మునిసిపాలిటి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు ఇంటి పన్నుల పెనాల్టీ పై 90% రాయితీ ప్రకటించిన విషయం తెలిసిందే అని,ఇట్టి రాయితీ తో పన్నులు చెల్లించేందుకు కూడా ఈ నెల 31 వ తేదీ తో ముగుస్తుందని,ఇట్టి విషయమును గమనించి పట్టణ ప్రజలు వెంటనే మీయొక్క ఇంటి పన్నులు చెల్లించి రాయితీ నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక పన్నుల వసూలు లో ఆయిజ మునిసిపాలిటి రాష్ట్రం లోని అన్ని మునిసిపాలిటి లలో 85% తో ముందంజ లో ఉందని, ఈ సంవత్సరం 100% పన్నులు వసూలు చేస్తామని కమిషనర్ తెలిపారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అన్ని గ్రామాల ప్రార్థన మందిరాలలో క్రైస్తవులు అత్యంత పర్వదినం గా చేసుకునే పండుగలలో గుడ్ ఫ్రైడే ఒకటి. ఈ పండుగ సందర్భంగా విశ్వాసులు అన్ని ప్రార్థన మందిరాలలో ప్రభువును స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు .అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పార్టీ కోసం పని చేసే వాళ్లను గుర్తించండి - బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరుష పాకుల శేఖర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పార్టీ కోసం పని చేసే వాళ్లను గుర్తించండని, వలస వాదులకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదని బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరుష పాకుల శేఖర్ తెలిపారు. గత పది సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ జెండానే ఎజెండాగా భావించి పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు, పార్టీ కోసం శ్రమించిన వాళ్లను పార్టీ గుర్తించకపోతే పార్టీ నష్టపోయే అవకాశం ఉంటుందని, కష్టపడి పని చేసే వాళ్లను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలని శేఖర్ కోరారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవుని తలుచుకుంటారు జీసస్ ప్రార్థనలో గడుపుతారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రార్థనలు చేస్తూనే ఉంటారు ప్రవచనాలు ప్రార్థనలు ధ్యానం వంటివి జరుగుతూనే ఉంటాయి కొంతమంది నల్లటి వస్త్రాలు ధరించి తమ బాధను వ్యక్తపరుస్తారు ఏసు మరణానికి త్యాగానికి గుర్తుగా సంతాపాన్ని తెలియజేయడానికి నిర్వహించి ఉంటారు కరుణామయుడు ఏసుక్రీస్తు మనం చేసిన పాపాలను ఆయన మీద వేసుకొని సర్వ మానవాళి రక్షణ కొరకు తన ప్రాణాలను మనకోసం అర్పించి ప్రాణ త్యాగం చేసిన వేల క్రైస్తవ సోదర సోదరీమణులు శుభ శుక్రవారం జరుపుకున్నారు ఏసుక్రీస్తు దీవెనలు మనందరి కుటుంబాలపై ఉండాలని ప్రార్థన చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు సంఘ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ “42”వ ఆవిర్భావ దినోత్సవం




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు తెలుగుదేశం పార్టీ “42” ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇంటి ఆవరణలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగినది ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభిమానులకు కార్యకర్తలకు నేతలకు “42”వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాప విముక్తి కోసమే ఏసు ప్రాణ త్యాగం

## - ఎంబి సీయోన్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు




**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** పాపంలో కురుకుపోయిన మానవాళి కోసం యేసు క్రీస్తు శిలువ త్యాగం చేశారని సంఘ పాస్టర్ రెవ. రెండ్. గిద్యోన్ తెలిపారు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో క్రైస్తవ సోదరులు 40 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టాలతో ఉపవాస దీక్షలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పాస్టర్ రెవరెండ్ గిద్యోను అధ్యక్షతన నిర్వహించారు ప్రజల కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు సిలువ మీద తన దేహానికి శీలలు కొడుతున్న వారిని కూడా క్షమించమని





భగవంతుని వేడుకున్న మహోన్నత క్షమాపణ సంపన్నుడు యేసు క్రీస్తు అని పేర్కొన్నారు గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు పరమ పవిత్రమైన రోజు అని చెప్పారు సమస్త మానవాళి పట్ల ప్రేమ నిస్సహాయుల పట్ల జాలి అవదులు లేని త్యాగం సడలని ఓర్పు శత్రువు పట్ల క్షమాపణ గుణం అనే గొప్ప లక్షణాలను కలిగి ఉండడం కరుణామయుడైన యేసు క్రీస్తు కే సాధ్యమైందని గుడ్ ఫ్రైడే ను దైవ ప్రార్థనలతో జరుపుకోవాలని ప్రజల మధ్య శాంతి సమరస్యము విరసిల్లాలన్నారు ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను వినిపించారు తండ్రి విరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము అనే 1. మాటను సంఘ చైర్మన్ రేవ. జి.మోష 2. మాట ను నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందు వని నిశ్చయంగా నీతో చెప్పుచున్నానని యూత్ చైర్మన్ వినిపించారు 3. మాట అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి అని సంఘ పాస్టరమ్మ రేవా జమీమా గిద్యోను వినిపించగా 4.వ మాట నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివని సంఘ సహాయ సెక్రెటరీ ఎస్ ఆనంద్ 5 వ .మాట నేను దప్పి గోనుచున్నా నని సంఘ ట్రెజరర్ సి సుదర్శన్ 6. వ మాట సమస్త మైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించే నని సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్.ఎస్ శేఖర్ 7. వ మాట తండ్రి నీ చేతికి నా ఆత్మను పగించు చున్నాను అంటూ సంఘ సెక్రటరీ. జి యోన వినిపించారు గుడ్ ఫ్రైడే వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని ఉంద్యాల పర్దిపూర్ నెల్లికొండి వడ్డేమాన్ ఏదులాపూర్ మద్దూర్ ముచ్చింతల కురుమూర్తి గ్రామాలలోని చర్చిలలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జి.ఫిలోగు. మలాగర్ ప్రతాప్ యాకోబ్ రాజు మోష ప్రవీణ్ అఖిల్ ఎండి బాబు పురుషోత్తం ఆయా సంఘాల పాస్టర్లు క్రైస్తవ సోదరులు పాల్గొన్నరు

# దొంగతనం జరిగిన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని లింగంబాగ్ కాలనీలోని ఇంగూరి వెంకటేశ్వర్లు శెట్టి ఇంట్లో రూ.10 లక్షల నగదు, 50 తులాల బంగారం చోరీకి గురైన విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి సంఘటన పరిశీలించారు. చోరికి గురైన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. జిల్లా ఎస్పీతో మాట్లాడిన ఎమ్మెల్యే.. గద్వాల పట్టణంలో తరుచు దొంగతనాలు జరగడం ఎం బాగాలేదని దీనిపై పూర్తి విచారణ జరిపి దొంగలను పట్టుకోవాలని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, గద్వాల పట్టణానికి గట్టి భద్రతను కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టు ఈశ్వరయ్య, నర్సింహులు, మన్నాపురం మహేబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై జలంధర్ రెడ్డి



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక గుర్తు తెలియని మాటలు రాని విజయ అనే మూగ మహిళ గత పది రోజుల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు చుట్టు ప్రాంతాలలో మతిస్థిమితం లేక తిరుగుతుంది. మరికుంట గ్రామంలో హొటల్ పెట్టుకొని జీవిస్తున్న బాలరాజు నాయక్ ఆమెను గమనించి ప్రతిరోజు భోజనం అందజేశారు. శుక్రవారం కంచె రాఘవేంద్ర సమాచారం మేరకు మతిస్థిమితం లేకున్నా మహిళ దగ్గర ఉన్న ఆధార్ కార్డు సమాచారం మేరకు షాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించిన వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకుని షాబాద్ పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. వనపర్తి రూరల్ ఎస్సై సమాచారం మేరకు షాబాద్ పోలీసులు స్పందించి విజయ అనే మహిళ షాబాద్ కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు వనపర్తి రూరల్ ఎస్ఐ జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మతిస్థిమితం లేకుండా మాటలు రాకుండా వనపర్తి జిల్లాలో తిరుగుతున్న విజయ అనే మహిళను షాబాద్ లోని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించి ఎస్సై జలంధర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు సమాచారం ఇచ్చిన బాలరాజ్ నాయక్ తో పాటు కంచ రాఘవేంద్రను ఎస్సై శాలువాతో అభినందించారు.

## విద్యుత్ షాక్ గురై వృద్ధురాల మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన పలుస బుచ్చమ్మ (73) ప్రమాదవశాత్తు విద్యుత్ షా గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బుచ్చమ్మ శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో బట్టలు ఉతకడానికి కరెంటు మోటార్ ప్లగ్గు పెడుతుండగా విద్యుత్ షాక్ గురై క్రింద పడడంతో తలకు బలమైన గాయం కావడంతో కొంత సమయానికి మృతి చెందింది అయితే కొడుకులు హైదరాబాదుల వనపర్తి లో ఉండడంతో ఒక్క తే ఇంటిదగ్గర ఉండేదని కింద పడిన విషయాన్ని తొందరగా గుర్తించకపోవడంతో మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు కిందపడిన విషయాన్ని చుట్టుపక్కల వాళ్ళు చాలా సమయం తర్వాత గమనించారు అప్పటికి మృతి చెందినది అని తెలిపారు గత రెండు రోజుల క్రితం ఏదో ఫంక్షన్ ఉంటే కొడుకులు కోడలు అందరూ కలిసి ఉన్నట్లు తెలిపారు

## మా ప్రజాపాలనలో ఎమ్మెల్సీగా మన్నే జీవన్ రెడ్డి గెలుపు ఖాయం



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** పారిశ్రామికవేత్త గా అందరి అభిమానం చూరగొన్న నాయకుడు జీవన్ రెడ్డి గెలుపుతో పాలమూరు జిల్లాకు ప్రయోజనము కలుగుతుందని లాల్ కోట మైనార్టీ నాయకులు మోయిన్ అన్నారు మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి భారీ స్పందన లభించింది ఒక కార్మికుడిగా తన జీవన ప్రయాణాన్ని ప్రారంభించి నేడు పారిశ్రామికవేత్తగా ఎదిగి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న నాయకుడు జీవన్ రెడ్డి అన్నారు ఆయన గెలుపుతో మహబూబ్నగర్ పారిశ్రామిక ప్రగతి అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని ఆయన తెలిపారు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉంది ఈ పోటీల్లో జీవన్ రెడ్డి గెలుపు ఖాయం ఎంతో సాధారణ స్వభావికం గల నాయకుడు మా అభ్యర్థి జీవన్ రెడ్డి మా ప్రజా పాలనపై ప్రజలకు పూర్తి భరోసా తో భారీ ఓట్లతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవబోతున్న జీవన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు

## ఉపాధ్యాయ వృత్తి దైవంతో సమానం

### - అంకిత భావసేవతోనే గుర్తింపు

### - గజిటెడ్ హెడ్మాస్టర్ జి శంకరయ్య



**పాలమూరు మేజర్‌న్యూస్:** మా ఊరు రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం మహబూబ్నగర్ జిల్లా) గండీడ్ మండల్, రంగారెడ్డి పల్లి తల్లి నర్సమ్మ, తండ్రి సాయమ్మ కూలి నాలి చేసుకునే వ్యవసాయ కుటుంబం నుండి వచ్చానని, కూలి నాలి చేసుకునే వారి పిల్లలే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటారని వారికి చదువు చెప్పడం నాకు చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వ పాఠశాల గజిటెడ్ హెడ్మాస్టర్ జి శంకరయ్య తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని తన దృష్టిలో ఉపాధ్యాయ వృత్తి దైవంతో సమానమని పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీన పదవీ విరమణ చేయనున్న సందర్భంగా శుక్రవారం ఆయన ఉపాధ్యాయ వృత్తిలో తన అనుభవాలను సూర్య దినపత్రికతో పంచుకున్నారు. పిఎస్ రంగారెడ్డిపల్లిలో 5వరకు, గండీడ్ ప్రభుత్వ పాఠశాలలో 1980లో పదవ తరగతి పూర్తి చేశారు. 1983లో కోస్గి ఇంటర్, వికారాబాద్‌లో 1987 డిగ్రీ, 1991లో బీఈడీ పూర్తి చేసిన అనంతరం సర్వీసులో ఉంటూ ఎమ్ఏ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు. చదువు అనంతరం మూడేళ్లు డీలర్‌గా, రెండు సంవత్సరాలు వెటర్నరీ శాఖలో పని చేశారు. సల్కల్ పేట జడ్పీహెచ్ఎస్ లో 1992 -95 మధ్య పిటిఏగా పని చేశారు. 1996 నుండి ఉపాధ్యాయ వృత్తి లోకి : గండీడ్ మండలం వెన్నచెడు హైస్కూల్లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా మొదటిసారి ఉపాధ్యాయ వృత్తి లోకి వచ్చారు. 2002 నుంచి 2009 వరకు సల్కర్ పేట హై స్కూల్, 2009 వరకు కుల్కచర్ల సాకల్పల్లిలో, 2012 వరకు మండిపల్ లో, 2015 వరకు బల్సూర్ గొండ, 2015 జులై లో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొంది వెన్నచెడ్ జడ్.పి.హెచ్.ఎస్‌లో పనిచేస్తున్నారు. అంకితభావ సేవలతో గుర్తింపు: ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సమయపాలన పాటిస్తూ పాఠశాల ప్రార్థన సమయానికి ఆలస్యం కాకుండా వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నారు. 2010 పదవ తరగతి ఉత్తీర్ణతలో రంగారెడ్డి జిల్లాలోనే మండిపల్ హైస్కూల్‌ను 99శాతం ఉత్తీర్ణత సాధించి హెూం శాఖ మినిస్టర్ సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని, పాఠశాలల అభివృద్ధికి తీవ్రంగా కృషి చేసి, పలువురు చేత మన్ననలు, ప్రశంసలు అందుకున్నారు. తన దగ్గర చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది డాక్టర్, ఇంజనీర్లు, దాదాపు 100 మందికి పైగా ఉపాధ్యాయులుగా ఎదగడం తన జీవితానికి ఎంతోసంతోషాన్ని ఇస్తుందని, రిటైర్మెంట్ తర్వాత కూడా విద్యారంగంలో సేవలు అందించాలను కుంటున్నానని పేర్కొన్నారు

## 35 ఏళ్ళ ఉపాధ్యాయ జీవితం చాలా సంతోషాన్నిచ్చింది

### - భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తా - మోమిన్ బడి గజిటెడ్ హెడ్మాస్టర్ ఎంఏ మన్నాన్



**పాలమూరు మేజర్ న్యూస్:** మొత్తం 35 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం నా జీవితానికి ఎంతో సంతోషాన్నిచ్చిందని మోమిన్ వాడి గవర్నమెంట్ హై స్కూల్, గెజిటెడ్ హెడ్మాస్టర్ మహమ్మ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు. ఈనెల 31న పదవీ విరమణ చేయనున్న సందర్భంగా సూర్య తెలుగు దినపత్రిక విలేఖరితో తన అనుభవాలు పంచుకున్నారు. మా నాన్న మహమ్మద్, ఉస్మాన్ అమ్మ హసీనా భాను మాది ప్రస్తుతం నారాయణపేట జిల్లా కోడంగల్, దుద్యాల హకీంపేట. మా నాన్నగారు పోస్ట్ మెన్‌గా పనిచేసేవారు మేము మొత్తం 7గురు సంతానం. నాన్నగారు పోస్ట్ మాన్ కాబట్టి అందర్నీ ఉన్నత విద్యల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదివించారు. ప్రాథమిక పాఠశాల కోస్గి, హై స్కూల్ కోడంగల్ లో పూర్తి చేసిన అనంతరం మహబూబ్నగర్ బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ పూర్తి చేసుకున్నాను. అనంతరం హైదరాబాదులోని ముంతాజ్ డిగ్రీ కళాశాలలో 1984లో చదివాను. ఆల్ మదీనా బీఈడీ కళాశాలలో 1985లో బిఈడి పూర్తి చేశాను. మూడు సంవత్సరాలు ప్రైవేట్ స్కూల్లో టీచరుగా పనిచేసిన అనుభవంతో 19 89 ఏపీపీఎస్సీ ద్వారా జరిగిన రిక్రూట్మెంట్లో కల్వకుర్తి జూనియర్ కళాశాలలో ఫస్ట్ అపాయింట్మెంట్ పొందాను. అనంతరం 1992లో మహబూబ్నగర్ పోలీసులైన్ హైస్కూల్, 2002 వరకు చేశా 2009 వరకు న్యూటన్ గవర్నమెంట్ హై స్కూల్ చేసిన అనంతరం 2009 జనవరి లో గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా ప్రమోషన్ పొంది నారాయణపేట లో పనిచేశాను. 2015 వరకు వీరన్నపేట గవర్నమెంట్ హై స్కూల్ అనంతరం ప్రస్తుతం మోమిన్ వాడి ప్రభుత్వ హైస్కూల్లో పనిచేస్తున్న విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండడం వల్ల విద్యార్థులు చదువులో రాణిస్తారని తెలిపారు. నా దగ్గర చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది, ఇంజనీర్లు, పోలీసులు, బిజినెస్ మాన్లుగా ఎదగడమే గాక ఇతర దేశాల్లో స్థిరపడ్డ వారు ఉన్నారు. వారందర నన్ను పలకరిస్తుంటే నాకు సంతోషంగా ఉందన్నారు. సానుకూలంగా ఉపాధ్యాయులతో మెలగడం వారి పరిస్థితిని బట్టి కలిసిమెలిసి పనిచేయడం ఎన్నటికీ మర్చిపోనని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో వసతులు మెరుగుపడాల్సిన అవసరం ఉందని, మంచినీరు సిబ్బంది కొరత లేకుండా ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వాలు ఆ దిశగా పనిచేస్తాయని ఆశిస్తున్నాని తెలిపారు. పదవి విరమణ తర్వాత భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు ఉచితంగా విద్య బోధన చేస్తానని పేర్కొన్నారు.

## గ్రామీణ బ్యాంకులతో వ్యవసాయ కుటుంబాలకు చేదోడు

### - ఏపీజీవీబీ కారువంగ బ్రాంచ్ మేనేజర్ పరమేశ్వర్



**పాలమూరు మేజర్ న్యూస్:** మన దేశంలో నేటికీ వ్యవసాయ రంగంపై ఆధారపడ్డ ప్రజలు ఎక్కువగా ఉన్నారని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం పై ఆధారపడ్డ రైతులు,కూలీలు, పేదలు, బలహీన వ్యవసాయ కుటుంబాలకు గ్రామీణ బ్యాంకులు చేదోడుగా నిలుస్తాయని ఏపీజీవీబీ కారువంగ బ్రాంచ్ మేనేజర్ ఎం.పరమేశ్వర్ పేర్కొన్నారు. ఈనెల 31న పదవి విరమణ చేయుచున్న సందర్భంగా ఆయన శుక్రవారం సూర్య తెలుగు దినపత్రికతో మాట్లాడారు. 1985లో సంగమేశ్వర బ్యాంకులో క్యాషియర్‌గా ఉద్యోగం పొందానని పేర్కొన్నారు. కోడంగల్, నారాయణపేట, మాగనూర్, ఊరుకొండ గోపాల్పేట్, మహబూబ్నగర్ ప్రాంతాల్లో పనిచేశానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ రంగం ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది మహిళలకు రుణాలు ఇచ్చి మహిళా సంఘాల బలోపేతానికి కృషిచేసిన అనుభవం మర్చిపోలేను అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాలకు సహకారం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని పేర్కొన్నారు.

## నామకరణ మహెూత్సవంలో పాల్గొన జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య

**గద్వాల మేజర్ న్యూస్** గద్వాల పట్టణంలోని వేణుకాలనీకి చెందిన కొండపల్లి రాధాకృష్ణ మనవరాలు నామకరణ మహెూత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ హాజరైనారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బబు,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ యూసూఫ్, నాగేంద్ర యాదవ్,జమ్మిచేడు సురేష్,తుమ్మల నరసింహులు, నాగులు యాదవ్,రంజీత్, టీ ఎన్ ఆర్ జగదీష్,మనోజ్, దడవాయి నర్సింహులు, బిల్డర్ రామకృష్ణ,శ్రీనాథ్ రెడ్డి, ఈశ్వర్,జైపాల్ రెడ్డి,బోరుబండి వీరన్న,గోవింద్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్త కుమారిని జన్మదిన వేడుకలో పాల్గొన్న దుష్యంత్ రెడ్డి

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దేపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుమ్మరి ప్రశాంత్ కుమారుని మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన డీసీసీ మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా వాహనాల తనిఖీ

**పానగల్ (మేజర్ న్యూస్):** మండలకేంద్రంలోని కృష్ణ మందిరం సమీపంలో పానగల్ ఎస్సై వేణు ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఎన్నికల కోడ్ దృశ్య పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించని వారికి, త్రిబుల్ రైడింగ్ ఆన్ లైన్ ధ్వారా జరిమానా విధించారు, అనంతరం వాహనదారులతో ఎస్ఐ వేణు మాట్లాడుతూ పోలీసులు వాహనాల తనిఖీ చేపడుతున్నారని ఆత్రుతతో ఆందోళనతో వేగంగా వెళితే కిందపడి గాయాల పాలయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచించారు, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు ప్రయాణికులు రు.50వేలకు మించకుండా నగదును వెంట పెట్టుకోవాలని ఆపై ఎక్కువ ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలు చూపించాలని తెలిపారు, ఏలాంటి ఆధారాలు లేకపోతే నగదును సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు, వాహనాల తనకి కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో
# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పూజలు


హోమంలో నిర్వహిస్తున్న స్పీకర్గడ్డం ప్రసాద్ కుమార్


పూజ కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ కూతురు అనన్య, అల్లుడు చేతన్

వికారాబాద్ మేజర్న్యూస్ (మార్చి 29)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం హోమం పూజా కార్యక్రమం నిర్వహించారు. అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూతురు అనన్య, అల్లుడు చేతన్లతో కలిసి ఆయన యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాప్రజా సమస్య పరిష్కారం కోసమే ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఏమైనా సమస్య ఉంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల, మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్, నాయకులు రఘుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, అనంతరెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


క్యాంప్ కార్యాలయంలో నాయకులను కలిసి మాట్లాడుతున్న దృశ్యం.

# హత్యాచారం కేసులో నింధితుడైన ఆర్.ఎం.పి డాక్టర్ అహ్మద్ అరెస్ట్ –రిమాండ్

- ఎట్టకేలకు అరెస్టయిన ఆర్.ఎం.పి డాక్టర్
- వివరాలు వెల్లడించిన తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి


అరెస్ట్ ఐన ఆర్.ఎం.పి డాక్టర్.

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 29)ః తాండూరు పట్టణంలో తీవ్ర సంచలనం కలిగిన ఒక మహిళను హత్యాచారం చేసిన కేసులో నింధితునిగా ఉన్న ఆర్.ఎం.పి డాక్టర్ అహ్మద్ను తాండూరు పోలీసులు ఎట్టకేలకు శుక్రవారం నాడు అరెస్ట్ చేశారు. తన క్లినిక్లో నర్సుగా పని చేస్తున్న మంజుల పై హత్యాచారం చేసి నగ్న వీడియోలు తీసి వైరల్ చేసిన విషయం తెలిసిందే. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 11వ తేదీన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇన్ని రోజులు పరారులో ఉన్న డాక్టర్ను అరెస్ట్ చేశారు. ఈ వివరాలను తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. నెరస్థుడైన అహ్మద్ అలియాస్ అమ్ము(46)అనే వ్యక్తిని మహబూబ్ నగర్ జిల్లా కోదండపూర్లో ఉండగా అరెస్ట్ చేసి తీసుకోచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నింధితునిపై హత్యాచారం కేసుతో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం జరిగిందని డీఎస్పీ వెల్లడించారు. పోలీసుల విచారణలో మరిన్ని విషయాలు బయటకి వచ్చాయి అని,ఈయన దగ్గర ఆర్.ఎం.పి డాక్టర్ సర్టిఫికెట్ కానీ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ లేకుండానే రోగులకు వైద్యం చేస్తున్నాడని ఆయన వెల్లడించారు. నిందితున్ని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించామని డీఎస్పీ బాలకృష్ణరెడ్డి పేర్కొన్నారు. తప్పులు చేసిన వారిని చట్టం ఎప్పుడు వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని ఆయన అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో గ్రూపులు వీడి
# అందరూ కలిసి పనిచేస్తేనే ఎంపి ఎన్నికల్లో గెలుస్తాం

- తెలంగాణభవన్లో జరిగిన పార్లమెంట్ మీటింగ్ సమాచారం మాజీ ఎమ్మెల్యే మాకు ఇవ్వలేదు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుమోళ్ల కృష్ణయ్య వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (మార్చి29)ఃచేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ బంపర్ మెజార్టీతో గెలవాలంటే పార్టీలో ఉన్న పాత, కొత్త, ఉద్యమ, నాయకులతో కలిపి ప్రతి నియోజక వర్గంలో సమన్వయ కమిటీలు వేసి, అందరూ కలిసి కట్టుగ సమన్వయంతో పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకు వెళ్తేనే బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు బుమోళ్ల కృష్ణయ్య తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజక వర్గాలల్లో పార్టీలో సమన్వయం లేకపోవడం, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం, మరియు కొంతమంది స్థానిక ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉండటంతో ఓటమి పాలు కావడం జరిగిందని అన్నారు. ఇంకా కొంత మంది ఎమ్మెల్యేలకు , పార్టీ లో ఉన్న సీనియర్ నాయకుల, ఉద్యమ నాయకులకు ,సమన్వయం లేదని, అందుకే. ఓటమి పాలు కావడం జరిగిందని తెలిపారు.ఓటమి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలల్లో ఇంకా అహంకరం తగ్గలేదని విమర్శించారు.వికారాబాద్ నియోజక వర్గంలో ఇప్పటికీ ఇంకా, పార్టీ లో కొత్త, పాత, ఉద్యమ నాయకులల్లో సమన్వయం లేదని, ఈ పరిస్తితి ఇలాగే కొనసాగితే దీని ప్రభావం వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై చూపే పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం తెలంగాణభవన్లో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ స్థాయి మీటింగ్కు వికారాబాద్ నియోజకవర్గం నుండి సీనియర్ నాయకులకు, ఉద్యమ నాయకులకు, మాజీ ఎమ్మెల్యే సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్తితి మారాలంటే వికారాబాద్ నియోజకవర్గ పార్టీలో సంస్థగత మార్పులు, చేర్పులు, చేయాలని ఆయన అన్నారు.ఈ విషయాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదిష్టానం, పెద్దలు కెసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్ళల ని సూచించారు.

వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉందని తెలిపారు. కొంత మంది బీఆర్ ఎస్ పార్టీ నాయకులపై బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ వ్యతిరేకతతో ఉన్నారనీ, ఈ పరిస్తితిని అధిష్ఠానం గమనించాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ పార్టీలో అన్నీ పదవులు అనుభవించిన వారే పార్టీకి ద్రోహం చేసి పార్టీనీ వీడుతున్నారని,వీరికి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ లోకి మద్యన వచ్చినా వారు, మధ్యనే వెళ్లి పోతారనీ, చివరివరకు వుండేది, నికార్సైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మత్రమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పై, బిజేపి పార్టీల పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని,ఇది ప్రజల పార్టీ బీఆర్ఎస్కు కలిసి వస్తుందని ఆయన తెలిపారు.త్వరలోనే వికారాబాద్ నియోజక వర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులందరం కలిసి పార్టీ పెద్దలు కేసీఆర్,కేటీఆర్, ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ను కలిసి వికారాబాద్ నియోజక వర్గంలో ఉన్న రాజకీయ పరిస్థితులను వివరిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# నేడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో
# వామపక్షాల రాష్ట్ర సదస్సు

- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పిలుపు
- సదస్సును జయప్రదం చేయండి
- బాల మల్లేష్ ... సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు


సమావేశంలో మాట్లాడుతున్న బాలమల్లేష్...
సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

షామిర్ పేట,మేజర్ న్యూస్( మార్చి,29):ఈ నెల 30న, వామపక్షాల ఆధ్వర్యం లో "కేంద్ర బిజేపి ప్రభుత్వ విధానాలు– మతోన్మాదానికి వ్యతిరేకంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్ పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సి.పి.ఐ కార్యకర్తల సమావేశంలో బాల మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఈ సదస్సుకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సదస్సుకు సీ.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సి.పి.ఐ (ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, సి.సి.ఐ ఎం.ఎల్ (మాస్ లైన్)రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, సి.పి.ఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసి రాష్ట్ర సహాయ కార్యదర్శి లు హాజరవుతారని బాలమల్లేష్ చెబుతూ, ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సి.పి. ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సీనియర్ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# మనుషులను ఉద్ధరించడానికి వచ్చిన హరిహరసుతుడు అయ్యప్పస్వామి : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కలియుగంలో మనిష్యులను ఉద్దరించడానికి భగవంతుడు ఎన్నో అవతారాలను ధరించాడు. అటువంటి అవతారమే హరిహరసుతుడు అయ్యప్పస్వామి అని, అయ్యప్పస్వామి కరుణాకటాక్షాలకోసం దీక్ష వూని, ఓ మండలంరోజుల పాటు ఆ దీక్ష చేయడంవల్ల మనసుకు ఎంతో ప్రశాంతత చేకూరుతుందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు (లాలు స్వామి) ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాతఃకాల సమయమందు స్వామి వారికి విశేషమైన అష్ట ద్రవ్యాలుతో అష్టాబిషేకం, విశేషమైన అలంకరణ, స్వామివారి మూలమంత్ర హోమములు, తీర్థప్రసాద గోష్ఠి ప్రత్యేక వూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వూజల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, మాజీ సర్పంచ్ ప్రమీల సాయిలు యాదవ్ లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి వెంకట్ రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రద్దయిన రూ.85.50 కోట్ల నిధుల విడుదల

- ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషితో సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్
- నిధులను సద్వినియోగం చేసుకుని రోడ్లు , పాలిటెక్నిక్ వసతి గృహాలను అభివృద్ధి చేస్తాం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం మంజూరైన రూ.85.50 కోట్ల నిధులు కొన్ని కారణాల వల్ల రద్దయ్యాయి. ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రద్దయిన నిధులను తిరిగి మంజూరు చేయించారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి, పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను సకాలంలో ఉపయోగించకపోవడంతో ఆ నిధులను అధికారులు రద్దు చేశారు. ఈ విషయంపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే నిధుల రద్దుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించి ఆయన అనుమతితో రద్దయిన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇప్పించారు. నిధులతో రోడ్లు, పాలిటెక్నిక్ కళాశాలలోని బాలుర, బాలికల వసతి గృహాలను అభివృద్ధి చేస్తామన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బిజేపి నుండి దేశాన్ని విముక్తి చేయాలి

## : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ ,మేజర్‌న్యూస్:** బిజేపి నుంచి విముక్తి పొందిన దేశంగా భారతదేశాన్ని మార్చేందుకు ప్రతిఒక్కరూ కలిసిరావాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాలు లో జరిగిన సిపిఐ పార్లమెంటు మండల కార్యదర్శుల ముఖ్య సమావేశం లో మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి పాల్గొని ప్రసంగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల సహకారం తో కనిపించే శత్రువుతో పోరాడి ఘనమైన విజయాన్ని సొంతం చేసుకున్నాం కానీ, ఈ పార్లమెంటు ఎన్నికల్లో కనిపించని శత్రువుతో యుద్ధం చేయబోతున్నట్టు ఆయన స్పష్టం చేసారు. మహబూబ్ నగర్ ఎంపి సీట్ మనం గెలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఈ గెలుపు తోనే మన మహబూబ్ నగర్ అభివృద్ధి ముడిపడి ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జీ గా వ్యవహరిస్తున్న ఈ నియోజకవర్గం రాష్ట్రంలోనే కాదు భారతదేశంలో కూడా అత్యంత కీలకమైనదిగా ఆయన అభిప్రాయపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిపిఐ కాంగ్రెస్ పార్టీ కలయికతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టినామని, అలాగే మళ్లీ ఉప్పుడు దేశంలో సైతం బిజేపి ని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. బిజేపి విముక్తి దేశంగా మార్చాలంటే మనం కలిసి కట్టుగా పనిచేయాలని ప్రజా సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారానికి అనుక్షణం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన తెలిపారు. మనందరి సమిష్టి కృషితో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సమస్యలకై గొంతెత్తి మాట్లాడాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అన్ని వర్గాలు ఏకం కావాలి అని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ మీ ద్వారా ఏ సమస్య మా దృష్టికి వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నర్సింహా, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, బి రాఘవేందర్, ఉమ్మడి జిల్లా సిపిఐ కార్యదర్శులు కొండన్న, విజయరాములు, బాలకిషన్, పర్వతాలు, పల్లె నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, శ్రీదేవి దంపతుల కుమారుడు బి.ఆర్. యస్ యువజన నాయకుడు పి.శ్రీకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా హనుమాన్ టేకిడి యందు రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి చీర్ల కృష్ణ సాగర్, ఎంసీ మెంబర్ గోనూర్ యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై ప్రాంభించారు. అనంతరం కేక్ కట్ చేసి శ్రీకర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన శ్రీకర్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, బండారు కృష్ణ, మాధవ్ రెడ్డి, జోహెబ్, తోట శ్రీను, శ్రీకర్ గౌడ్ యువసేన పాల్గొన్నారు.

# పేదప్రజల అభివృద్ధే నా ఎన్నికల మ్యానిఫెస్టో

## - మైనింగ్, మద్యం వ్యాపార జోలికెల్లను - కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** మహబూబ్‌నగర్ లోక్ సభ పరిధిలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా తాను ఇక్కడినుండి ఎంపిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పేద ప్రజల అభివృద్ధే నా ఎన్నికల మ్యానిఫెస్టో అని వెల్లడించారు. శుక్రవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీ నాయకుల మాదిరిగా తనకు మైనింగ్, మద్యం ఇతరత్రా వ్యాపారలలో సంబంధంలేని వాటి జోలికి కూడా వెల్లనని చెప్పారు. ప్రజల సూచనలు సలహాలు తీసుకుని ప్రధాన ఏజెండాగా అమలు చేస్తానన్నారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ న్యాయయాత్ర చేపడుతామన్నారు. తుక్కుగూడా వేదికగా ఎఐసిసి సార్వత్రిక ఎన్నిక మ్యానిఫెస్టో విడుదల చేస్తామన్నారు. తాము అసెబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండతో ఈ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. విలేఖరుల సమావేశంలో ఒబేదుల్లా కొత్వాల్, వినోద్‌కుమార్, ఎన్.పి.వెంకటేష్, హర్షవర్ధన్‌రెడ్డి, మల్లు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌ఏల శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎంపీ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్‌లకు ఒక్కరోజు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమ నిర్వాహకులుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ దీప్ దాస్ మున్షి , ఏఐసీసీ జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు, టీపీసీసీ వార్ రూం చైర్మన్ పవన్ మల్లాడి లు హాజరవుతున్నారని, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు , నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి , ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొనసున్నట్లు తెలిపారు. బీఎల్‌ఏల శిక్షణ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలోని అన్ని గ్రామాల నుంచి ప్రతి ఒక్క బీఎల్‌ఏ హాజరవ్వాలని ఆయన అన్నారు.

# టెట్ అర్హతలను సడలించాలి

## - పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్ అర్హతలు సడలించాలని పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమైన టెట్ అప్లికేషన్లలో అర్హత విషయాల్లో మార్పులు చేయాలి. పేపర్ 1 రాయటానికి ఇంటర్ తో పాటు కేవలం టిటిసి లేదా డి.ఎడ్ లు మాత్రమే అర్హతలుగా చేయడం వలన బీఈడీ చేసి, ఎస్జీటీ గా పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు ఎల్ ఎఫ్ ఎల్ ప్రమోషన్ లకై పేపర్-1 ను రాసే అవకాశాన్ని కోల్పోతున్నారు. అదేవిధంగా పేపర్ 2 రాయటానికి డిగ్రీలో 50% మార్కులు ఉండాలనే నిబంధనను పెట్టడం వలన అనేకమంది సీనియర్ ఉపాధ్యాయులు పేపర్ 2ను రాసే అవకాశాన్ని కోల్పోతున్నారు.కావున ప్రభుత్వం పునరాలోచించి సర్వీస్‌లో ఉన్న అందరికీ అవకాశం కల్పించే విధంగా అర్హతలను సడలించాలని మనవి చేశారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456